

# రియల్ హీరో

భట్టిప్రోలు విజయలక్ష్మి

అందరికీ
ఆదర్శ ప్రాయమైన
వాడే...హీరో!

చేతులు నొప్పి పుట్టటంతో రాస్తున్న నోట్సు ఆపి కదిలించు. చదువులో పడితే వేరే ధ్యాసే వుండదు నాకు. అందుకే నేను చదువుతూ కూర్చున్నానంటే ఇంట్లో ఎవ్వరూ నా జోలికిరారు. వీలైనంత వరకు నాకు ఏటువంటి డిస్ట్రబెన్స్ కలుగ కూడదని చప్పుళ్ళు చేయకుండా వుంటారు. మా తమ్ముడు, చెల్లి కూడా నాలా ఏకాగ్రతతో దీక్షతో చదవాలని ప్రయత్నిస్తూ ఉంటారు కాని ఆఏకాగ్రతని ఎప్పుడూ అలవరచుకోలేకపోయారు. అందుకే వీరిద్దరికే ఎప్పుడూ అత్తెసరు మార్కులు. నేను మాత్రం ఇంతవరకూ ఫస్ట్క్లాసే తప్ప మరోటి ఎరగను.

బయటగదిలోంచి మాటలు విన్పిస్తుంటే చెవులు అటువదేశాను కుర్చీలో రిలాక్సవుతూ, ఇంటికి ఎవరో వచ్చారల్లేవుంది. అమ్మవాళ్ళతో అంటోంది, "మాపెద్దాడు మాణిక్యం అండీ చదువులో మహా చురుకు, ఎప్పుడూ ఫస్ట్క్లాసులే. వాడికి. ఎమ్.కామ్. చదువుతున్నాడు. అసలు మాయింట్లో అటు నావేపు, ఇటు మావారివైపు కూడా ఎవరూ అంతంత చదువులు చదవలేదు. అందరూ బి.ఏ.లూ, బి.కామ్.లే. వీడి తెలివితేటలు చూసి వాళ్ళనాన్నకి మహా ముచ్చట. అందుకే వాడ్ని బి.కామ్.తో ఆపనీకుండా ఎమ్.కామ్ చదివిస్తున్నారు."

అమ్మ ఇంకా ఉత్సాహంగా అక్రొత్తగావచ్చినవాళ్ళకి నాగురించి ఏదోచెప్తూనే ఉంది. ఆవిడా ఓహో, అలాగా అంటూవింటూనే ఉంది. అమ్మ నాగురించి అంటున్న మాటలు వింటూ ఉంటే గర్వంతో, ఆనందంతో నా ఛాతి ఉప్పొంగిపోతూఉంటుంది. ఆ ఆనందం, ఆ పొగడ్త నాకు ఎంతో శక్తినిస్తాయి. దానికోసమే ఇంకా కష్టపడి చదవటం నాకు అలవాటు.

అమ్మేకాదు, మా నాన్నా అంతే, మానాన్న ఓ ఆఫీసులో చిన్న ఆఫీసరు, మా నాన్నకి డిగ్రీలులేవు. అయినా ఎక్స్పీరియన్స్ వల్ల ఆఫీసరు కాగలిగేడు. నా చదువు చూసి మానాన్నకి చాలా గర్వం.

"మా గోపీ ఎప్పుడూఫస్టే, నేను ఏదో నానా తంటాలూ పడి రిటైరయ్యే ముందర ఆఫీసర్ కాగలిగేను. కాని మావాడు మొదలే ఆఫీసర్గా కెరీర్ ప్రారంభం చేస్తాడు. ఎమ్.కామ్. అయిపోతూనే సివిల్ సర్వీసెస్కి, బ్యాంక్ సర్వీసెస్కి పరీక్షలు రాస్తానంటున్నాడు." అని చెప్పుకుంటూంటాడు.

మా నాన్న అలాఅంటం నాకు చాలా యిష్టం. పైకి బిడియంగా ఉన్నట్టున్నా లోపల్లోపల వాళ్ళు అలా అంటూ ఉంటే నాకు చాలా యిష్టంగా ఉంటూ ఉంటుంది. పెద్దఆఫీసర్లాగా నన్ను నేను ఊహించుకొని సంబరపడుతూంటాను.

మాయింట్లో వాళ్ళు నన్ను కేవలం పొగిడి ఉత్తేజపరచటమే కాకుండా నాకోసం కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు కూడా చేశారు. మిగిలిన అందరికీ ఒకే పడగ్గది అయితే నాకోసం ప్రత్యేకంగా ఒక గది, మంచం, పరుపు. మా తమ్ముడూ, చెల్లెలికి ఈ ఏర్పాట్లు లేవు. మంచం ప్రక్కనే టేబుల్, కుర్చీ, ట్యూబ్లైట్, టేబుల్లైట్, టేబుల్ఫాన్. ఆప్రక్కనే కిటికీలో మంచినీళ్ళకూజా, గ్లాస్ అన్నీ అమర్చారు. ఆగదిని నాకు ఎమ్.కామ్.లో సీట్ వచ్చినరోజు మానాన్నే ప్రత్యేకంగా సర్దారు.

ఇక మాఅమ్మ, నాచదువు చూసి ఎంతో ఆశ్చర్యపోతూ ఉంటుంది. ఉబ్బిపోతూ ఉంటుంది. నేను చెప్పకపోయినా సరే నాకోసం ఒక ఫ్లాస్క్లో టీ తెచ్చి పెడుతుంది. ఒకచేత్తో టీకప్పు, ఒకచేత్తో పుస్తకంతో నన్నుచూసి అమ్మా, నాన్నా ఎంతో ముచ్చటపడుతూంటారు. వారి ముచ్చటచూసి నేనూ ముచ్చటపడుతూంటాను.

మా తమ్ముడూ, చెల్లికూడా నాగురించి వాళ్ళ స్నేహితులతో చాలా గొప్పగా మాట్లాడటం ఎన్నోసార్లువిన్నాను. వాళ్ళకినేనొక ఐడియల్ హీరోని.

వాళ్ళందరి దృష్టిలో హీరోని. అనిపించుకోటం నాకు యిష్టం. ఆహీరో స్థానం నించి జారిపోకుండా వుండటానికి, ఆ స్థానాన్ని, ఆగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరంశ్రమిస్తూ ఉంటాను నేను.

ఇంతలో ,అమ్మ ఎవరిపైనో అరుస్తూండటం విన్పించింది. పక్కింటావిడ వెళ్ళిపోయింది కాబోలు.

"ఏమిటయ్యా శంకరం. అన్నీ ముదురు బెండకాయలు తెచ్చావు. నీకు ఏపని చెప్పినా సరిగ్గాచెయ్యవుగదా! ఏంచెయ్యను యిప్పుడు వీటిల్తో." విసుక్కుంటోంది అమ్మ.

అమ్మ అలావిసుక్కునేది ఒక్క శంకరాన్నే. శంకరం వయసులో నా ఈడువాడే. పాపం తల్లీ తండ్రీలేరు. అన్నలు వున్నారుకానీ ఇతని చదువు బాధ్యతకాని, పోషణ బాధ్యతకానీ వహించలేమని చేతులెత్తేశారు. ఎలాగో నాన్న కాళ్ళూ గడ్డాలూ పట్టుకొని నాన్నావాళ్ళ ఆఫీస్లో టెంపరరీ అటెండర్ ఉద్యోగం ఒకటి సంపాదించాడు. ఏదో నామమాత్రపు జీతం. ఎలా బ్రతుకుతాడో, ఏమో, నాన్న ఉద్యోగం యిప్పించాడన్న కృతజ్ఞతకొద్దీ మాయింటికొచ్చి మాపనులు చేసిపెడుతూ ఉంటాడు. పాపం అల్పప్రాణి. అటు ఆఫీస్లో చాకిరీ, యిటు ఆఫీసర్ల యిళ్ళల్లో చాకిరీ.నలిగిపోతూ ఉంటాడు.

నాకు ఒక్కోసారి శంకరాన్ని చూస్తే జాలి వేస్తూంటుంది. అతనికే నాలాగా మంచితెలివితేటలుంటే చక్కగా చదువుకొనిరాణించేవాడేమో. అవునుమరి అందరికీ దేవుడు ఒకేలాంటి మేధస్సు ఇవ్వడు గదా! నేను చక్కటి బట్టలు వేసుకుని లూనామీద ఠీవిగా, దర్పంగా యూనివర్సిటీకి వెళ్తుంటే, పాపం నా వయసే ఉన్నశంకరం డొక్కుసైకిల్ తొక్కుతూ ఆఫీసర్లభార్యలకి కూరలు, ఆఫీసర్లకి టీలు మోస్తూ ఉంటాడు. అతనితో నేనెప్పుడూ ప్రత్యేకించి మాట్లాడను. మరీనాకు ఏదయినా అవసరం వస్తే తప్ప, అలాగే శంకరానికి ఎప్పుడూ తన పనేమో, తనేమో. వేరేమీ పట్టనట్లుంటాడు.

నా ఎమ్.కామ్. ఫైనల్ పరీక్షలు మొదలయ్యాయి. దానికోసం మాఅమ్మా, నాన్నా చేసిన హడావిడి అంతాయింతాకాదు. నాన్న నేను పరీక్షనించి తిరిగి వచ్చేటైముకి రోజూ ఆఫీస్ నించి యింటికి వచ్చి ఎలా రాసేనో కనుక్కుంటూ ఉండేవాడు. అమ్మ నాతో పాటు తెల్లార్లూ మేలుకుని నాకు టీలుకాచియిచ్చేది, ఆకలేస్తుంటే తినటానికని రకరకాల చిరుతిళ్ళు సిద్ధంచేసివుంచేది. పరీక్షలు సరిగ్గారాయలేనని నాన్న నాకోసం డాక్టర్ని సంప్రదించి టానిక్కులు కొనుక్కొచ్చాడు. మహారాజ భోగంతో రాశాను పరీక్షలు, అంత మంచి అమ్మా నాన్నా ఉండటం నా అదృష్టం.

రోజూ పరీక్షకి వెళ్ళేటప్పుడు, మా అమ్మ కళ్ళల్లో ఆశీర్వాదం, తమ్ముడి కళ్ళల్లో ఆరాధన, చెల్లెలికళ్ళలో ప్రేమ, నాన్న కళ్ళల్లో ఆత్మవిశ్వాసం నన్ను ఎంతో ప్రోత్సాహపరిచేది. పరీక్షలు ముగిశాయి. బాగా రాశానన్న తృప్తి మిగిలిందినాకు. ఇన్నాళ్ళూ చదువులో మునిగిపోయి ఏమీ సుఖం పొందనందుకుగాను మానాన్న నాకు వెయ్యిరూపాయలిచ్చి హాలిడేటూ

ర్‌కి పంపాడు.

ఇన్నాళ్ళు టెన్షనూ ఒక్కసారి వదిలి గా అన్నివూళ్ళూ చూసివచ్చాను. తిరిగివ న కొన్నాళ్ళకే రిజల్ట్స్ వచ్చాయి. అందరూ ౩ం చినట్లే ఫస్ట్‌క్లాస్ వచ్చిందినాకు. నాఫస్ట్‌క్లా మా సి అది తమకే వచ్చినట్లుగా ఉప్పొంగిపో రు మాఇంట్లో అందరూ. మార్కులు వచ్చాక ఖ్ప కుని అన్నివుద్యోగాలకి అప్లైచేయద కు న్నాను. మార్కులు 68 శాతం వచ ు. ఇన్నాళ్ళ కలతీరబోతోంది. అఫీసరయే జు ఎంతో దూరం లేదనిపించింది.

మొదట్లో చిన్నచిన్న ఉద్యోగాలకి చే యటం నామోషీ అనిపించేది. పెద్ద పెద్ద ద్యో గాలకివెళ్ళినపుడు ఇంటర్యూలలో 'కేవల 68 శాతమేనా.' అనటం వినాల్సివచ్చింది. న్నా ళ్ళకీ ఏ ఉద్యోగం రాలేదు. ఒక్కసారిగా ఫే ట్‌లైన్ మారిందేమో అన్పించేది.

నెమ్మది నెమ్మదిగా రోజులు మ తు న్నాయి. తమ్ముడు గ్రాడ్యుయేట్ అయ డు. కానీ అప్పటికే నాన్నరిటైర్ అవ్వటంతో డు పి.జికి వెళ్ళకుండా ఏదో జాబ్‌లో చే డు. నాన్న రిటైరైనాక వచ్చిన డబ్బుతో చె ళ్ళి చేసి పంపించారు. నేను నాఖర్చులకి, స్టల్ ఆర్డర్స్‌కి కూడా తమ్ముడిమీద ఆధార ల్సి వచ్చింది. మా అమ్మా, నాన్నా నా ంచి అందరికీ మునుపటంతగా చెప్పటం నే శారు. నాహీరోయిజం స్లోగా తగ్గనారంభి ంది చివరికి చిన్న ఉద్యోగమైనా సరే అ సిద్ధ పడి అప్లైచేయటం మొదలుపెట్టాను. కానీ అక్కడా నా పరిస్థితి గోచీకి ఎక్కువా, వం చాకి తక్కువా అన్నట్టు తయారయింది. ంట ర్వ్యూలలో నాసర్టిఫికేట్స్, మార్క్సుచూ అరే మీరు. ఎమ్.కామ్. ఫస్ట్‌క్లాస్. ఈ వెధ వు గం మీకెందుకండీ. మంచి పోస్ట్‌కోసం ప్లైచే యండి.' అనేవారు.

అటు పెద్ద ఉద్యోగాలూరాక, ఇటు చిన్న ఉద్యోగాలూరాక చాలా రోజులు యిబ్బ ల్లో గడిపాను. ఓరోజు మావూళ్ళో పోలీస్ స్టే బుల్స్ ఇంటర్వ్యూలు ఉన్నాయని విన్నా ఒక సారి ఎలాగో ఒకలాగా పి.సి.గా రిక్రూట్ అయి తే మన సర్టిఫికేట్స్, తెలివితేటలనిబట్టి రగా ప్రమోషన్స్‌వస్తాయని అందరూ అన్నా !

క్రొత్త ఆశలతో క్రొత్తుత్సాహంతో పి.సి. పోస్ట్‌కోసం వెళ్ళాను. అక్కడ చూశా నాకా శ్చర్యం వేసింది. క్యూలు కట్టి నించుని వున్నా రు జనం. అందరూ పి.సి.సెలక్షన్ కో నట. మమ్మల్నందర్నీ ఓపిగ్గా కొంతమంది పోలీ సులు చెకింగ్ చేయటం ప్రారంభించా మా పొడవులు, బరువులు ఛాతీ కొలతలు, వగైరా నోట్‌చేసుకొన్నారు. లోపల వేరొకరూమ్ ంకో ఎస్.ఐ.కూర్చుని మా అర్హతల లిస్ట్ రాస్తు న్నాడు. అతను నా సర్టిఫికేట్స్ చూసి ఆశ్ ంగా. నన్ను చూశాడు. వేరొకరూమ్‌లో ఫీజిక ఫిట్ నెస్ పరీక్షలు. జరిపారు. రకరకాల రీక్షల అనంతరం ఒక సెలక్టెడ్ కాండిడేట్ లిస్ట్ పెట్టారు. ఇంత పొడుగు క్యూలో నుంచి ఆ లిస్ట్‌లోకి ఎక్కగలిగింది కేవలం ఒక యాభై మంది. నా అదృష్టవశాత్తూ నేనూ ఆం యాభైలో ఒకడిని.

మాకు అసలైన ఇంటర్వ్యూ రేపు ఉంటుం దని మా యభైమంది పొద్దున్న 8 గంటల కల్లా వచ్చేసి సిద్ధంగా వుండాలనీ చెప్పారు. మమ్మల్ని ఇంటర్వ్యూ చేయటం కోసం ప్రత్యే కంగా ఒక ఆఫీసర్ వస్తున్నాడని తెలిసింది. మొదటి పరీక్షలో నెగ్గినందుకు సంతోషపడ్తూ రేపటి టెస్ట్‌లో నెగ్గించమని ఆప్త వాడ్ని ప్రార్థిస్తూ ఇంటికి చేరాను.

విషయం విని అమ్మా, నాన్నా ఎంతో సంతో షపడ్డారు. నా మంచిరోజులు మళ్ళీ వచ్చాయ నిపించింది. రేపటిరోజుకోసం అందరం ఆత్రంగా ఎదురుచూశాము. పొద్దున్నే నీట్‌గా తయారై టైమ్‌కి చేరుకున్నాను ఇంటర్వ్యూకి., ఒక్కొక్క ళ్ళనే పిలుస్తున్నారు లోపలికి. నావంతూ వచ్చింది. ఇంటర్వ్యూలలో మొదటినుంచే యింప్రె స్ చేస్తే వుద్యోగం వస్తుందన్న విషయాన్ని పదేపదే గుర్తు చేసుకున్నాను. పైగా ఇంటర్వ్యూ చేస్తోన్న ఆఫీసర్ ఒక్కడేనట. అతన్ని ఒక్కడ్నీ యింప్రెస్ చేస్తే చాలు. నేను ఉద్యోగస్థుణ్ణ యినట్లే.

"మే ఐకమిన్ సర్?" మర్యాదగా అడి గాను డోర్‌దగ్గర్నించి.

"కమిన్"

"గుడ్‌మార్నింగ్ సర్." చెప్పాను విన యంగా.

"గుడ్‌మార్నింగ్. టేక్‌యువర్ సీట్."

"థాంక్యూసర్." అంటూ కూచుని యధా లాపంగా తలెత్తి ఆఫీసర్‌కేసి చూసి వులిక్కి పడ్డాను. అతనూ నన్ను అంతే ఆశ్చర్యంతో గమనిస్తున్నాడు.


"నువ్వు... సారీ! మీరు శంకరం కదూ..." అడిగాను. యింకా అనుమానం తీరలేదు నాకు.

"అవును కూర్చోండి. మీరు సోమేశ్వరరావు గారి పెద్దబ్బాయి కదూ?"

మౌనంగా తలాడించటం మినహా ఏమీ చేయలేని స్థితి.

"మీరు త్రూఅవుట్‌యువర్ స్టడీస్ ఫస్ట్ క్లాసేమోకాదూ?"

"అవును..." నోట్లోతడి ఎండిపోయింది నాకు. మా నాన్నా దగ్గిర టెంపరరీ ఎటెండర్ చేసే శంకరం, మా అమ్మకోసం కూరలు మోసుకొ చ్చేశంకరం, ఇప్పుడు ఐ.పి.యస్. ఆఫీసర య్యాడు. బహుశా సివిల్ సర్వీసెస్‌కి అప్లై





చేసి పరీక్షలు పాసయి ఉంటాడేమో. నే
రాశాను కానీ నాకు ప్రిలిమినరీలోనే తన్ని
"ఏమిటి ఆశ్చర్యంగా చూస్తున్నారు. అ
డర్ ఐపియస్ ఆఫీసర్ ఎలా అయ్యాడ
నేను ఎటెండర్‌గా వర్క్‌చేస్తూనే కరస
డెన్స్ కోర్సులద్వారా చదువుకొనేవాడ్ని, అ
గే బిఏ, ఎమ్.ఏ. రాశాను. తరువాత ఐపి
ఏకి రాయటం, పాసవటం జరిగింది. ట్రైని
అయ్యాక ఈ ఊరు పోస్ట్ చేశారు. మీ ఫ
ర్ రిటైరైన వెక్స్ఇయరే నేను అక్కడ జాబ్
రిజైన్ చేశాను" చిరునవ్వుతో చెప్పాడు శంక
నా బయోడేటా వరీక్షిస్తూ.

"మరి మీరెప్పుడూ ఎమ్.ఏ. చదువుతు
విషయం బైటపెట్టలేదే?" ఇంకా తేరుకోల
నేను.

'ఎందుకూ? ఇలాంటివి చెప్పుకుంటే ప్రో
హించేదిపోయి వెక్కిరించేవారే ఎక్కువ.
తలివాడు బాగుపడుతున్నాడంటే, పేరు తె
కుంటున్నాడంటే ఏడిచేవాళ్ళే ఎక్కువ. అంద
ఈ విషయం ఎవరికీ చెప్పేవాడ్నికాదు. నా
పాదనతో ఒక్కపూటేభోంచేసి పరీక్ష ఫీజు
కోసం డబ్బులు దాచుకునేవాడ్ని. స్ట్రీట్‌లైట్
కింద చదివేవాడ్ని. ఆఫీస్‌లో నైట్ డ్యూటీకో
ఉండిపోయి. అక్కడ కూచుని చదివేవాడ్ని."
శంకరం చెప్తూనే ఉన్నాడు.

'అరే, పొరపాటు. చెప్తున్నదిశంకరం కాదు.
శంకరరావు ఎమ్.ఏ., ఐపియస్ ఆఫీసర్.'

నేనూ పి.జి.చేశాను. అతనూచేశాడు. కాని
యిరువురి మధ్యా ఆనాడూ ఎంత వ్యత్యాసం?
ఈనాడు ఎంత వ్యత్యాసం? ఆనాడు నేనేహీరో
ని. నేను వెయ్యివాట్ల కాంతితో ధగధగలాడిపో
తూ ఉంటే అతను నాప్రక్కన జీరోవాట్ బల్బు
లాగా ఉండేవాడు. ఇప్పుడు అతను వెయ్యి
వాట్ల బల్బులాగావుంటే నేనే జీరోవాట్ బల్బ్
అయాను. అతనిముందు అమ్మా, నాన్నా అన్నీ
అమరిస్తే చదువుకొని ఫస్ట్‌క్లాస్‌లు తెచ్చుకొని
పొంగిపోయాను నేను. కా యితను.. తనే
అన్నీ అమర్చుకొని మరీ చదువుకొన్నాడు.
హీరో అంటే శంకరమే. నేనుకాదు, నాతల
శంకరం ముందు దానంతట అదే గౌరవపూ
ర్వకంగా వంగింది.

*

# మసై పోతు న్న లేత మొగ్గలు

ఈ లోకంలో కేవలం తల్లి ప్రేమే
నిస్వార్థమైనదంటారు. సంతానం కోసం
తల్లితనప్రాణాల్ని కూడా విడువడానికి
సిద్ధపడుతుంది

సృష్టిఆవిర్భవించిన నాటినుంచీ కొన
సాగుతున్న శాశ్వత సత్యమిది. అయితే
యిపుడు ఈ శాశ్వత సత్యం విషయంలో
కూడా అనుమానాలు పొడసూపుతు
న్నాయి. యిటీవలే అమెరికాలో జరిపిన
సర్వేలో ఈ విషయమే వెల్లడైంది

నాలుగు సంవత్సరాలలోపు పిల్లలు
తల్లిదండ్రులు పెట్టే హింసలకు, దెబ్బ
లకు గురయ్యే 10 వేలమంది దాకా ప్రతి
యేడూ యిక్కడ ఆస్పత్రుల పాలవు
తున్నారు.

కాగా ఆస్పత్రుల్లో చేర్చిన లేతబుగ్గల
పసివారు 5,000 దాకా ఆస్పత్రుల్లోనే
కన్ను మూస్తున్నారు. యింకా చెప్పా
లంటే యింతే మంది పసివారు వీరు
పెట్టే హింసలకు యిళ్లల్లోనే కన్ను
మూస్తున్నారు.

మరో ఆశ్చర్య కరమైన విషయమే
మిటంటే యిలాంటి తల్లిదండ్రులు పసి
పిల్లల హంతకులుగా నమోదు కాకుండా
తప్పించుకుంటున్నారు. ఈ చిన్నారుల
మరణానికి యితర కారణాలను రుద్దు
తున్నారు.

యిక శరీర సౌందర్య పోషణకోసం
తమ పిల్లలకుపాలివ్వనితల్లులైతే వున్నా
రు. కాగా యిపుడు వారికేళీవిలాసాల
కోసం తమ పిల్లల్ని పూర్తిగా "కేర్
సెంటర్"లకే అంకితం చేస్తున్నారు.
యిపుడు అమెరికాలో "వీక్ అండ్ కేర్
సెంటర్"లు బాగా వెలుస్తున్నాయి. ఈ
సెంటర్లలో తమ పిల్లల్ని వారం రోజు
లు దాకా పెట్టవచ్చును.

గత 20 సంవత్సరాలుగా జె.సి.పియ
ర్స్ అనే శాస్త్రవేత్త తల్లీ పిల్లల మమ
తానురాగాలపై నిరంతర పరిశోధనలు
సలుపుతున్నాడు. గర్భం ధరించిన
స్త్రీలు పిల్లల్ని కనేవరకూ రకరకాల
మందులను వాడుతూ ఎన్నో కృత్రిమ
విధానాల్ని అనుసరిస్తున్నారు. ఈనాడు సహ
జంగా పిల్లల్ని కనక సర్జరీద్వారా
పిల్లల్ని కనడం ఒక ఫేషన్ అయిపో
య్యింది ఈనాడు. యిలా ఆపరేషన్ ద్వారా
తల్లి నుండి పిల్లను వేరు చెయ్యడం వల్ల
సహజసిద్ధమైన తల్లీ బిడ్డల విడరాని
బంధంలో అఘాతం ఏర్పడుతున్నవి.
కాగా తల్లిపాలకు నోచుకోని పిల్లలకు
కూడా మమతానురాగాలు కొరవడుతు
న్నాయి.

ఎ.పి.నాథ్.